తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి   వికారాబాద్
ఆదివారం 5 మే 2024 | పేజీలు : 08

# భూతగాదాల్లో ఇరు వర్గాల ఘర్షణ

- మాల్ రెవెన్యూ పరిధిలో చోటు చేసుకున్న ఘటన
- మీదంఅంతు చూస్తాను అంటూ విలేకరులకు బెదిరింపులు
- మీడియా ప్రతినిధులపై చిందులేసిన ఇన్స్ స్పెక్టర్
- నా గురుంచి మీకు తెలియదంటూ హెచ్చరిక చేసిన యాచారం సిఐ
- వార్త కవర్ చేస్తున్న విలేకర్లపై కేసు చేస్తానని సిఐ శంకర్ బెదిరింపులు







**ఇబ్రహీంపట్నం,మే 4(జనం సాక్షి) :**
యాచారం మండలం మాల్ గ్రామంలోని భూతగాద కేసులో అత్యుత్సాహం చేసిన పోలీసులు అత్యుత్సవాన్ని ప్రదర్శించారు. నల్లవెల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 460లో బట్టు కృష్ణారెడ్డి దగ్గర 1989లో గెనమొని రాములు ఆర్ఓఆర్ లో 3 ఎకరాలు 20 గుంటలు అదే సర్వే నెంబర్లు 2006 సంవత్సరంలో కప్పటి యాదయ్య వద్ద గెనమోని శ్రీనివాస్ గెనమోని గోపాల్ రెండు ఎకరాలు కొనుగోలు చేశారు. 45 సంవత్సరాల నుంచి ఈ రోజు వరకు గెనమోని రాములు, గెనమోని శ్రీనివాస్, గెనమోని గోపాల్ లు సాగు చేసుకుంటున్నారు. నాలుగు సంవత్సరాల క్రితం బొడ్డు పురుషోత్తం రెడ్డి అనే వ్యక్తి నాకు ఇందులో ఒక ఎకరా ఏడు గంటల భూమి వస్తుందని హైకోర్టులో కేసు వేశారు. దీంతో ఎటువంటి కోర్టు ఆర్డర్స్ లేకుండా ఈరోజు దౌర్జన్యంగా కొంతమంది కొంత వ్యక్తులతో వచ్చి కడీలువేసి కబ్జా చేయడానికి ప్రయత్నించారు. ఈ విషయంలో పోలీసులు అతనికి మద్దతు పలికారు. గెనమోని రాములు కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దల్ని అరెస్టు చేసి మీడియా చూస్తుండగానే మాడుగుల, మంచాల యాచారం పోలీస్ స్టేషనులకు అక్రమంగా తరలించి తరలించారు. ఈ తత్తంగం అంతా పోలీసుల మధ్యనే ఒకరి పైన ఒకరు దాడి చేసుకున్నారు. దీనికోసం కవరేజ్ కొచ్చిన పత్రిక విలేకరులను సీఐ బెదిరించారు. ఇంతటితో ఆగకుండా మీడియా ప్రతినిధులపై సిఐ . చిందులేశారు నా గురించి మీకు తెలియదంటూ హెచ్చరికలు జారీచేసి మీడియా మిత్రులను బెదిరింపులకు పాల్పడ్డాడు. కోర్ట్ ఆర్డర్ తో వచ్చిన పురుషోత్తం రెడ్డి పోలీసుల బందోబస్తు తోని భూమ్మీదికి కబ్జాకు వచ్చారు. పోలీసుల మద్దతుతో భూమిపైన కబ్జాకు వచ్చి కడీలు నాటించారు. ఈ తతంగానే ప్రశ్నించిన బాధితులను సిఐ అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. అక్కడ ఓ సినిమా షూటింగ్ ఫక్కి లాగా అనిపించింది.

## చేవెళ్ల ఎంపీగా గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### పద్మా రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం



**మహేశ్వరం, ఏప్రిల్ 22 (జనం సాక్షి) :**
చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ పద్మా రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నాడు మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్ ఎన్ కాలనీలో రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ పద్మా రెడ్డి ఆధ్వర్యంలో రంజిత్ రెడ్డి ఫ్యామిలీ ఆర్ ఎన్ రెడ్డి కాలనీ అసోసియేషన్ మెంబర్స్ మీర్పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్ బిసి ఫెడరేషన్ ఇంచార్జ రవీంద్ర చారి, రవీందర్ రెడ్డి, జటావత్ రవినాయక్, స్వామి నాయక్, గిరిబాబు, శివ,విష్ణు గండికోట అంజయ్య, మహిళా నాయకురాలు అక్కి మాధవి, ముఖ్య నాయకులు ప్రచారం చేయటం జరిగింది . ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలు బిఆర్ఎస్ దోపిడి పాలన తో విసిపోయారని తెలిపారు, అదే క్రమంలో గడిచిన 100 రోజుల్లోనే కాంగ్రెస్ ఇచ్చిన మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి, రైతు భరోసా, ప్రతి కుటుంబానికి 200 ఉచిత విద్యుత్,యువ వికాసం హామీలను ప్రజలు గుర్తించాలని అన్నారు, అదేవిధంగా చేవెళ్ల పార్లమెంట్ నుంచి మన గడ్డం రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు.ప్రచారంలో నాయకులకు, కాలనీ ప్రతినిధులకు పాల్గొని సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు పద్మా రెడ్డి.

### హామీలు అసలే లేవు...

## మళ్లి ఎన్నికల్‌లో హామీలా..?



మొయినాబాద్,మే 04,(జనం సాక్షి):ఆరు గ్యారెంటీలు అసలే కరువైయ్యాయి మళ్లి ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చూస్తుందని, పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరామ్ నగర్ ప్రభాకర్రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు చిలుకూరు గోపాల్రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మొయినాబాద్ మండలం అజీజ్నగర్ చౌరస్తాలో గల బీజేపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మధుసుధన్రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. కేంద్రం ద్వారా బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వాడుకొని సొమ్ము ఒకరిది, సొకు ఒకరిది అన్న చందంగా రాష్ట్రంలో ప్రజలను మోసం చేసిందని ఇప్పుడు బీఆర్ఎస్ను ప్రజలు నమ్మలేరని తెలిపారు. అదే విదంగా గతంలో 50 ఏళ్ల పాలన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలు ఏ మాత్రం అభివృద్ధి చెందలేని ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మళ్లి హామీలు గుప్పిస్తున్నారని ఆరోపించారు. ఐదు వందల సంవత్సరాల క్రితం రామజన్మ భూమి సమస్య ఉంటే పూర్తి కానిది నరేంద్రమోడీ ప్రభుత్వ హయాంలో అమలు చేసి నిర్మించడం జరిగిందన్నారు. దేశంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయంటే మోడీ పాలన

➢ మిగతా 2లో..

## వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే ఓటింగ్ పూర్తి

- హెూమ్ ఓటింగ్ లో 40 ఓటర్లు ఓటు హక్కు వినియోగం.
- సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు.



తాండూరు మే4(జనంసాక్షి) తాండూర్ అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించిన 41 ఓటర్లకు 4 రూట్ల ద్వారా హెూమ్ ఓటింగ్ పూర్తి చేశారు .ఈ సందర్భంగా ఆర్.డి.ఓ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో ఫారం 12-(డి) ద్వారా దరఖాస్తు చేసుకున్న వయోవృద్ధులు(16), దివ్యాంగులు (25) ఇంటి వద్దకే ఓటింగ్ పూర్తి అయిందని తెలిపారు.మొత్తం 41 ఓటర్లకు గాను 40 ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కున్నారు.పెద్దేముల్ మండలంలో 1 ( ఓల్డ్ ఏజ్) ఓటరు వారం రోజుల క్రితం చనిపోవడంజరిగింది నాలుగు రూట్ల ద్వారా వీరికి ఓటింగ్ వసతి కల్పించారు.నేటినుండి ఈవీఎం కమిషనింగ్ సెయింట్ మార్క్ ఇంటర్నేషనల్ స్కూల్ తాండూరులో నిర్వహింస్తారు. పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, వారి ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో కమిషనింగ్ చేసి ఎన్నికలకు ఈవిఎంలను సిద్ధం చేయడంజరుగుతుందని తెలిపారు.

## స్విమ్మింగ్ పూల్స్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురండి: సుదీర్ రెడ్డి



**ఎల్ బి నగర్,మే 4(జనం సాక్షి ) :**
రెండు రోజుల్లో వనస్థలిపురం డివిజన్ పరిధిలోని రెండు స్విమ్మింగ్ పూల్స్ అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని ఎల్.బి. నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న పార్కు మరియు ప్రొఫెసర్ జయశంకర్ పార్కు నందు :ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ భారస పార్టీ అభ్యర్థి శ్రీ.రాగిడి లక్ష్మారెడ్డి గారికి మద్దతుగా పలు పార్కుల్లో ప్రచారం నిర్వహించారు.దానిలో బాగంగా రెండు స్విమ్మింగ్ పూల్స్ నందు నీరు లేక దాదాపు రెండు నెలలుగా స్విమ్మింగ్ పూల్స్ వృధాగా ఉండడం జరిగింది అని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరంసుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇన్ని రోజులు నా దృష్టికి ఎందుకు తీసుకొనిరాలేదు ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను ఇప్పుడు ఇక్కడికి వచ్చాను కాబట్టి చెప్పారు. లేకపోతే చెప్పకపోయేవారు అని అన్నారు. వెంటనే స్పోర్ట్స్ ఆదారిటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి ఫోన్ చేసి ప్రస్తుత వేసవికాలం దృష్ట్యా కనీసం స్విమ్మింగ్ పూల్స్ నిర్వహణ మీద దృష్టి పెట్టకుండా ఇంత నిర్లక్ష్యం చేయొద్దు అని ఆగ్రహం వ్యక్తంచేశారు. చింతల రవి కుమార్ జిట్టా రాజాషేకర్ రెడ్డి లగ్గొని శ్రీధర్ గౌడ్ రాంరెడ్డి మిట్ట రాం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ నాయకుల ఇంటి ఇంటి ప్రచారం



శామీర్ పేట్ (జన్మదిన సాక్షి ):ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆడ పరుచు మల్కాజ్ గిరి పార్ల మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా తూంకుంట మున్సిపల్ పరిధిలోని తూంకుంట,అంతాయి పల్లి పలు వార్డు లలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం నిర్వహించి,రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు 5 హామీలను అమలు చేసి ప్రజలకు అందించి,ప్రజా పాలన నడిపిస్తున్నారని,అదే విధంగా మిగతా హామీలను కూడా దశల వారీగా అమలు చేస్తారని,ఎంపీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి ఇక్కడ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ప్రజలకు వివరిస్తూ,మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డికి హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు

ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి,4వ వార్డు కౌన్సిలర్ మధుసుదన్ రెడ్డి,మున్సి పల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యాదగిరి, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్య దర్శి శ్రీనివాస్ యాదవ్,మున్సిపల్ కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఓబీసీ సెల్, ఎస్సీ సెల్,కిసాన్ సెల్,మహిళ కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్, యన్‌యస్‌యుఐ అధ్యక్షులు లక్ష్మి నారాయణ, హరిగోపాల్,ధర్మారెడ్డి, నాగమణి,జగదీశ్ గౌడ్,సాయి మనీశ్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ రాంచందర్ యాదవ్,మున్సిపల్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి మల్లేష్ యాదవ్,మాజీ ఉప సర్పంచ్ రాజు,మున్సిపల్ ఎన్నికల కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,ప్రదీప్ కుమార్,మధుసూదన్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శేశాంత్, మున్సి పల్ కాంగ్రెస్ యస్సీ సెల్ ఉపాధ్యక్షులు దుర్గయ్య,మున్సిపల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రమేష్,వార్డుల కాంగ్రెస్ అధ్యక్షులు బిక్షపతి,హరికృష్ణ,కాంగ్రెస్ నాయకులు జనార్దన్ రెడ్డి,బాబు, వేణు గోపాల్ రెడ్డి,నర్సింగ్ యాదవ్,భూపాల్ రెడ్డి,మల్లేశ్ గౌడ్,రాజి రెడ్డి,,మున్సిపల్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మధు రెడ్డి,వార్డుల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాను,నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ పెళ్లికి భార్య అడ్డు వస్తుందని తుద ముట్టించాడు.

- భార్యకు సంతానం కలగడం లేదని వేధింపులకు గురి
- హత్యా నేరం కేసులో కోర్టులో హాజరు పరిచి రిమాండుకు
- రూరల్ సిఐ అశోక్



తాండూరు మే 4(జనంసాక్షి)
రెండవ పెళ్లికి భార్య అడ్డు వస్తుందని తుద ముట్టించిన సంఘటన తాండూరు మండలం లో చోటుచేసుకుంది. రూరల్ సిఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం తేదీ 1.5.2024 న జట్టూరు గ్రామము చించోలి తాలూకా కాల్ బురిగి జిల్లా వాసి నైకోటి మళ్ళప్ప ఇచ్చిన ఫిర్యాదు ప్రకారంతన కూతురు బోయిని అనితను తాండూరు మండలం చంద్రవంచ గ్రామానికి చెందిన బోయిని లక్ష్మప్పతో 14 సంవత్సరాల క్రితం వివాహం జరిపించారు. కొన్ని రోజులు వారి సంసార జీవితం బాగానే ఉన్నప్పటికీని వారికి సంతానం కలగకపోవడంతో లక్ష్మప్ప అనితను వేధించడం, రోజు తాగి ఆమెను కొట్టడం మానసికంగా శారీరకంగా చిత్రహింస పెట్టే వాడని తెలిపారు. 15 రోజుల క్రితం తను ఇంకో అల్లుడైనటువంటి రాముకు లక్ష్మప్ప ఫోన్ చేసి, తన మాట వినట్లేదు, తాను రెండో పెళ్లి చేసుకునేందుకు అడ్డుగా ఉందని ,అనితను చంపేస్తానని, చెప్పి ఎన్ని డబ్బులు అయినా ఖర్చు చేసి కేసు నుండి తప్పించుకుంటానని చెప్పరని తెలిపారు.తేదీ 30.4.2024 న సాయంత్రం అనిత అనుమానాస్పదంగా చంద్రవంచ గ్రామ శివారులో గల కాగ్నవాగులో చనిపోయి ఉన్నదని గ్రామస్తుల ద్వారా తెలిసి 1.05.2024 న కరణ్ కోర్ట్ పిఎస్ కు వెళ్లి ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేశారు.అయితే పరారీలో ఉన్న లక్ష్మప్పను శనివారం అదుపులోకి తీసుకొని విచారించగా తాను చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడని తెలిపారు. తానే స్వయంగా తన భార్య వదిలించుకోవాలని ఉద్దేశంతో కత్తితో గొంతు కోసి కాగ్న నదిలో పారవేశానని నేరం అంగీకరించారని వివరించారు. ఈ నేరస్థున్ని అరెస్ట్ చేసి హత్యా నేరం కేసులో కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ విఠల్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించండి

- శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం... కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేరిలింగంపల్లి, మే 04 (జనంసాక్షి) :**
హస్తం గుర్తుకు ఓటు వేయడం ద్వారా నిజమైన అభివృద్ధికి నాంది పలకాలని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పిలుపునిచ్చారు. ఈ మేరకు డివిజన్ పరిధి శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్ తదితర ప్రాంతాలలో చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ నేరుగా ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా హమీద్ పటేల్ మాట్లాడుతూ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని విశేషంగా ఆదరిస్తున్నారని, తప్పకుండా భారీ మెజార్టీతో రంజిత్ రెడ్డి గెలుపును నిర్ణయిస్తారని అన్నారు. కాంగ్రెస్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలంతా విశ్వసించి ఇటు రాష్ట్రం తోపాటు కేంద్రంలో సైతం కాంగ్రెస్ పార్టీకి అధికార బాధ్యతలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శేరిలింగంపల్లి ప్రజలపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము కానేయకుండా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిసిసి అధికార ప్రతినిధి వేణుగోపాల్ రెడ్డి, టి కృష్ణ, ఆదిల్ పటేల్, మక్బుల్, జగన్ గౌడ్, సాజిద్, నీలం లక్ష్మీనారాయణ, వెంకట్ రెడ్డి, డాక్టర్ మల్లేష్ యాదవ్, రంగారెడ్డి, ఇంద్ర, ఆకాష్, చంద్రమౌళి, వెంకటేష్ పటేల్, మహమ్మద్, మతిన్, వెంకటేష్, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్, ప్రభాకర్, షేక్ జాంగిర్, సయ్యద్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అసలే లేవు... మళ్లి ఎన్నికల్‌లో హామీలా..

నిదర్శనమని తెలిపారు. గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎన్నో జరిగాయని వాటిని వాడుకోని బీఆర్ఎస్ సొమ్ము ఒకంది సోకు ఒకంది అన్నట్లు వాడుకుందని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీలను నమ్మరని సూచించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో భాగంగా నరేంద్రమోడీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్రెడ్డిని గెలిపించి చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా రెపరెపలాడించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మధుసుధన్రెడ్డి, నాయకులు రాజమల్లేష్, వినయ్కుమార్, అభి, చందు పాల్గొన్నారు.

# శ్రీరాములుకు అయోధ్య రాముడి ఆశీస్సులు ఉండాలి

**మహేశ్వరం నియోజకవర్గం ముద్దుబిడ్డ అందెలకు వెల్లువెత్తిన అభినందనలు.**



**మహేశ్వరం, మే 4 (జనం సాక్షి)**
మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు జన్మదినం సందర్భంగా పార్టీ శ్రేణులు ఉదయమే దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ కార్యాలయంలో జరిగిన శ్రీరాములు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ... గెలిచినా- ఓడినా ప్రజల మధ్య తన జీవితం, జీవనం ఉంటుందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి విజయం కోసం ప్రతీ ఒక్కరూ కష్టపడాలని కోరారు. మీర్పేట్ కార్పొరేషన్ లో బీజేవైఎం ఉపాధ్యక్షుడు రాఘవేందర్ ఆధ్వర్యంలో అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీరాములు యాదవ్ పుట్టిన రోజు వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ, బీజేవైఎం, మహిళామోర్చా సహా అన్ని మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ జిల్లా బ్యాట్మెంటన్ పోటీలు



**మల్కాజిగిరి,మే04 (జనంసాక్షి)** హైదరాబాద్ జిల్లా బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ పోటీలు మే 20 నుంచి 24 వరకు నిర్వహిస్తున్నట్లు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి చాముండేశ్వరి నాథ్, కనూరి వంశీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలు సబ్ జూనియర్,జూనియర్,మెన్,ఉమెన్ మరియు మాస్టర్ విభాగాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీలు హైదరాబాద్ జిల్లాకు సంబంధించిన బ్యాట్మింటన్ క్రీడాకారులకు మాత్రమేనని,ఇతర జిల్లా క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనడానికి అనర్హులని చెప్పారు.ఆసక్తి గల క్రీడాకారులు మే 16 వ తారీకు చివరి రోజు అని తెలిపారు. https://btronlin.in/ ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ పోటీలు హైదరాబాద్ నగరంలోని హైటెక్ సిటీ గేమ్ పాయింట్ బాడ్మింటన్ అకాడమీలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# వ్యాపారంలో నష్టం రావడంతో వ్యక్తి ఆత్మహత్య.



**శంషాబాద్, మే 3 (జనంసాక్షి )**
కూరగాయల వ్యాపారంలో నష్టం రావడంతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్టేషన్ ఆఫీసర్ తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లగుడా కు చెందిన శ్రీనివాస్ రెడ్డి ( 37) కూరగాయల వ్యాపారం చేసేవాడు, కూరగాయల వ్యాపారంలో నష్టం రావడంతో ఇంట్లోనే ఉంటు న్నాడు. ఈనెల 2 తేదీన ఇంట్లో ఎవరికీ చెప్ప కుండా బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో శనివారం ఫోర్త్ గ్రాండ్ వెంచర్ వద్ద పురుగుల మందు తాగి పడి ఉన్నట్టు సమాచారం రావడంతో అక్కడికే వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**మరో ఘటనలో...**

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంద్రా రెడ్డి కాలనీ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి పడి ఉన్నట్లు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అతని వద్ద లభించిన ఆధార్ కార్డ్ లో రవికుమార్ ( 48 ) హయత్ నగర్ అడ్రస్ ఉంది, దీంతో అతని మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఆధార్ కార్డు లో ఉన్న అడ్రస్ తో కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బద్రేశ్వరునికి భక్తిశ్రద్ధలతో గజమాల సమర్పణ

**12 సంవత్సరాలుగా కోటం వీరప్ప కుటుంబ సభ్యులు మొక్కులు తీర్చుకునే సాంప్రదాయం.**



తాండూరు మే 4(జనంసాక్షి) పట్టణ నడిబొడ్డున వెలసిన శ్రీ భవిగి బద్రేశ్వరస్వామి భక్తుల కోరిన కోరికలు తీరుస్తు కొంగుబంగారంగా విరాజిల్లుతున్నారు.స్వామిని దర్శించుకున్న భక్తులు మొక్కులు తీరుస్తూ మహిమలను చాటుతున్నారు కోరిన వేంటనే కోరికలు తీర్చిన భద్రేశ్వరుడికి భక్తులు వస్తురూపేనా ఆభరణ రూపేనా మొక్కులు తీర్చుకుంటున్నారు .గత 12 సంవత్సరాలుగా తాండూరుకు చెందిన కోటం వీరప్ప కుటుంబ సభ్యులు మొక్కులు తీర్చుకునే సాంప్రదాయం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు .ప్రతిఏటా భద్రేశ్వరుని జాతర ఉత్సవాల్లో కుటుంబ సభ్యులు.శ్రీ భావీగి బద్వేశ్వర స్వామికి పల్లకి సేవ అలంకరణకు భారీ గజమాలను సమర్పిస్తున్నారు. ఈ సంవత్సరం ప్రారంభమైన ఉస్సవల్లలో కూడా 12 వ సారి శ్రీ భావిగీ భాద్రేశ్వర స్వామికి శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులు దర్శించుకొని పూజల నిర్వహించిన అనంతరం గజమాలను సమర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత12 సంవత్సరాలుగా బద్వేశ్వర స్వామి వారికి సేవ చేసుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొటం వీరప్ప కుటుంబ సభ్యులు .మరియు దేవాలయ పూజారి విజయకుమార్ స్వామి, మల్లికార్జున స్వామీ, ఈవో శేఖర్ గౌడ్, సడెగి భద్రన్న, వినోద్ కుమార్, జొన్నల వినోద్ కుమార్ ,శెట్టి భాస్కర్ ,లింగదల్లి రవికుమార్, సందీప్ ,గంగ శ్రావణ్, గణాపు శంకర్,జోళ్ళు ప్రవీణ్,అభూలం సంపత్, వీరశైవ యువ దళ్ సభ్యులు,భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డికే తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి మద్దతు

**మాదిగ కూటమి చైర్మన్ పోకల కిరణ్ కుమార్ మాదిగ...**



చేవెళ్ల, మే 04 (జనంసాక్షి) శనివారం నాడుచేవెళ్ల కేంద్రంగా మాదిగ సంఘాల మహా కూటమి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ శ్రీ సంగీతపు రాజలింగం మాదిగ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో కూటమి చైర్మన్ పోకల కిరణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ...గత పది సంవత్సరాలుగా మాదిగల్ని వంచించి ఉప ముఖ్యమంత్రిగా డాక్టర్ తాటికొండ రాజయ్యని ఆరు నెలలు కూడ కొనసాగాకుండా కుట్రపూరితంగా నిర్ధక్ష్యంగా బర్తరఫ్ చేసిన బిఆర్ఎస్ పార్టీని ఓడించి దళితుల పక్షపాతి అయిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్న తెలంగాణ మాదిగలు, దగకోరు బీజేపీ మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సి వర్గీకరణ వందరోజుల్లో చేస్తామని పది సంవత్సరాలుగా మోసం చేసిన తీరును ఎండగడుతూ బీజేపీ అభ్యర్థులను చిత్తు చిత్తుగా ఓడించి చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించాలని తెలంగాణ మాదిగ సంఘాల మహా కూటమి నిర్ణయించుకొని యావత్తు తెలంగాణలోనీ 17 పార్లమెంటు స్థానాల్లోనూ కాంగ్రెస్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి మద్దతుగా నిలువనుందని... తెలంగాణ మాదిగ సంఘాల మహా కూటమి చైర్మన్ పోకల కిరణ్ కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. అనంతరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ శ్రీ సంగీతపు రాజలింగం మాదిగ మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా దళిత వ్యతిరేక మనువాదా పార్టీ అయిన బీజేపీ ఏజెంట్ గా మారిన మాదిగల ద్రోహి మంద కృష్ణను మాదిగలెవ్వరు నమ్మొద్దని, తన స్వార్ధ ప్రయోజనాల కోసం మాదిగ జాతిని తాకట్టు పెట్టి కి కట్టుబానిసగా మారిన మంద కృష్ణ మాదిగను మాదిగ పల్లెల్లోకి రానియొద్దని మాదిగ జాతికి పిలుపునిచ్చారు. అనంతరం శ్రీ బోనసి రాములు మాదిగ తమ గృహాన్ని సందర్శించిన కూటమి నాయకులను ఆత్మీయంగా ఆహ్వానించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, మాదిగ సంఘాల మహాకూటమి ఉమ్మడి మహబూబ్ నగర్ కన్వీనర్ శ్రీ బోనసి రాములు, మాదిగ, కూటమి వైస్ ఛైర్మన్ లాయర్ మల్లన్న మాదిగ, కూటమి ముఖ్య సలహాదారు సంగీతం రాజలింగం మాదిగ, కల్యాణి ప్రేమ్ రాజ్, జంగ్లీ నాగరాజు మాదిగ, దుర్గ ప్రసాద్ మాదిగ, డాక్టర్ మనిందర్ మాదిగ, యాదయ్య మాదిగ, మల్లికార్జున్ మాదిగ సంఘాల మహాకూటమి ఉమ్మడి మహబూబ్ నగర్ కన్వీనర్ శ్రీ.బోనసి రాములు మాదిగ, కూటమి వైస్ ఛైర్మన్ లాయర్ మల్లన్న మాదిగ, కూటమి ముఖ్య సలహాదారు సంగీతం రాజలింగం మాదిగ, కల్యాణి ప్రేమ్ రాజ్, జంగ్లీ నాగరాజు మాదిగ, దుర్గ ప్రసాద్ మాదిగ, డాక్టర్ మనిందర్ మాదిగ, యాదయ్య మాదిగ, మల్లికార్జున్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీలో చేరిన ముడిమ్యాల బిఆర్ఎస్ఎస్ నాయకులు



**చేవెళ్ల,మే 04 (జనంసాక్షి)** చేవెళ్ల అభ్యర్థి పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేషర్ రెడ్డి మరియు మాజి ఎమ్మెల్యే కె.ఎస రత్నం ఎక్స్ ఎమ్మెల్యే శోభ మరియ చేవెళ్ల యంపిపి విజయలక్ష్మిరమణా రెడ్డి, మరియు శెరి నర్సింగ్ రావు, అసెంబ్లీ ఇంచార్జ్ ప్రభాకర్ రెడ్డి, అత్తెల్లి అనంత రెడ్డి, వెంకట్ రెడ్డి సమాక్షంలో ముడిమ్యల గ్రామానికి సంబంధించిన బిఆర్ఎస్ఎస్ పార్టీ నుండి పెద్ద సంఖ్యలో బీజేపీ లో చెరడం జరిగింది. పార్టీ లో చేరినవారు ముడిమ్యల గ్రామ సర్పంచ్ శెరి స్వర్ణలత దర్శన్, మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోనె కరుణాకర్ రెడ్డి, మరియు వార్డు మెంబర్లు రావెందర్, గుండాల లక్ష్మి, నర్సింలు, లావణ్య దుర్గెష్, జూకంటి కృష్ణ,కో ఆప్షన్ మెంబర్ కావాలి సునిత రమేష్, మరియు గోనె రాం రెడ్డి, మలగని శ్రీను, విరెష్, ఆంజనెయులు, సుధాకర్, మహేందర్, బాల్ రాజ్, రాములు, జంగయ్య, అమరెందర్, లక్ష్మియ్య, కుమ్మరి శ్రీకాంత్, విజయ్, రజినీకాంత్, కాంత్, సురేష్, మల్లేష్ సంకెపల్లి మహేందర్, రాము, చాకలి రాము, రవి, మహేందర్, క్రిష్ణ, గోపాల్, వెంకటేష్, కావాలి.భీమయ్య శెరి శ్రీనివాస్, కృప నంద్, రాములు, రావెందర్, వెంకటేష్, మహేందర్, క్రిష్ణ, మహేందర్, మల్లేష్, అంతరం నర్సింలు మరియు కోపరెట్ సొసైటి డైరెక్టర్ అంతారం బాలమ్మ, మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున చెరడం జరిగింది.

## పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ వినియోగించుకున్న పోలీస్ సిబ్బంది

**కొడంగల్ మే03(జనం సాక్షి)** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రారంభంలోక్ సభ ఎన్నికలకు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రారంభమైంది.ఎన్నికల విధుల్లో భాగాస్వాములయ్యే పోలీసులు ఈరోజు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు.కొడంగల్ సర్కిల్ ఇన్స్పెకర్ ( సీఐ) శ్రీధర్ రెడ్డి,ఎస్సై భారత్ రెడ్డి,మరియు సిబ్బంది. పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు వేశారు18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.



## కాంగ్రెస్ అభ్యర్థి సునీతమ్మ విజయాన్ని కాంక్షిస్తూ దమ్మాయిగూడ 8వ వార్డులో ఇంటింటి ప్రచారం

కీసర, మే 04 (జనంసాక్షి)

కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ దమ్మాయిగూడ ఎనిమిదవ వార్డులో వార్డు ఇంచార్జ్, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మెరుగు సునీత, కాంగ్రెస్ నాయకులు దుర్గం నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాసరి నరసింహారెడ్డి, దివ్య, రమ్య పావని, ఎస్.రజిత, ఎం.సహజ, యజ్ఞశ్రీ, శ్వేత, పావని, కె.గీత, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ



**మోమిన్ పేట మే 4( జనం సాక్షి)** వికారాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఖాళీ అయినట్లు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు శనివారం మోమిన్ పేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో మోమిన్ పేట్ బిఆర్ఎస్ మాజీ ఎంపీపీ శివకుమార్ స్వామి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు విట్టల్, ఎన్కెత్తల మాజీ పిఎసిఎస్ బక్కారెడ్డి, మొరంగపల్లి మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, టేకులపల్లి మాజీ ఉపసర్పంచ్ సయ్యద్ ఖదీర్, మేక వనం పల్లి పిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి, మోమిన్ పేట పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాపురెడ్డి, కంటెస్టెంట్ సర్పంచ్ మక్సుద్ అహ్మద్ లు మరియు 60 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని వీడి వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మోమిన్ పెట్ మండల అధ్యక్షులు శంకర్ యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రచారం.



**మల్కాజిగిరి,మే04 (జనంసాక్షి)** మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్య కర్తలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో శనివారం మల్కాజి గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా నేరెడ్ మెట్ డివిజన్ లోని దేవినగర్, మధురానగర్, సైనిక్ విహార్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ. మల్కాజిగిరి లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని,పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా గెలుస్తుందన్న ధీమాను వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో విజయం సాధిస్తే ఆగస్టు 15 రెండు లక్షల వ్యవసాయ రుణాలు మాఫీ



**మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య**

**మోమిన్ పేట మే 4(జనం సాక్షి)** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి కేంద్రంలో అధికారం చేపట్టిన వెంటనే వ్యవసాయ రైతుల రుణాలు రెండు లక్షల రూపాయలు ఆగస్టు 15 మొత్తం మాఫీ చేస్తామని 6 గ్యారంటీ పథకా లను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు మాజీ ఎంపీపీ ఉగ్గు మల్లయ్య అన్నారు శనివారం వికారాబాద్ నియోజకవర్గంలోని కేసారం ఎంకేపల్లి సయ్యద్ అలీపూర్ దుర్గం పేరు మోరంగపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ స్పీకర్ వికారాబాద్ శాసనసభ్యులు డాక్టర్ గడ్డం ప్రసాద్ కుమార్ నాయకత్వంలో వికారాబాద్ ప్రాంతంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య కోస్గి సురేందర్ చంద్రయ్య శ్రీనివాస్ గౌడ్ సత్యనారాయణ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ పి అమరేందర్ రెడ్డి నాయకత్వంలోగ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఉపాధి హామీ కూలీల దగ్గర పొలాల వద్ద ప్రచారం నిర్వహించారు వెంకట్ మాన్నయ్య బాబు పులికాది బాబు అనంతయ్య నర్సింలు మల్లారెడ్డి మల్లయ్ వివిధ పార్టీల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## అభివృద్ధి జరగాలంటే చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపిద్దాం



**రాజేంద్రనగర్, మే4 ( జనం సాక్షి)** కాంగ్రెస్, భాజపా పార్టీలను ప్రజలు నమ్మడం లేదని, వారిచ్చే హామీలన్నీ అంతా మోసం అని అత్తాపూర్ భారాస అధ్యక్షుడు వనం శ్రీరామ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలు ప్రచారంలో భాగంగా అత్తాపూర్ డివిజన్ లోని మారుతి నగర్ తదితర బస్తీల లో భారాస నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో వాగ్దానం చేసిన 6 గ్యారెంటీలను అమలు చేయక విఫలమైందని అన్ని వర్గాలకు మేలు చేసిన చేవెళ్ల భారాస అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గంలో అభివృద్ధికి లోటు ఉండదని భారాస కరపత్రాలను గడపగడపకు అందించి ఓటర్లను అభ్యర్థించారు.ఈ ప్రచారంలో సీనియర్ నాయకులు కొలను సుభాష్ రెడ్డి, జె. చిత్తారి, చిన్న , నరేందర్ రెడ్డి, లక్ష్మణ్ మహేష్ ముదిరాజ్, నరేందర్, మల్లేష్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.